మనం
హైదరాబాద్
రంగారెడ్డి । మేడ్చల్
గురువారం । 4 । జూన్ । 2026 పేజీలు: 7



# పచ్చదనానికి ప్రాధాన్యం

**వర్షాకాలానికి ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలి: మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**

- ఇంటింటి చెత్త సేకరణ బలోపేతంపై అధికారులకు ఆదేశాలు
- ప్రజా పార్కులు, కుంటల అభివృద్ధితో పచ్చదనం పెంపు..

మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పచ్చదనాన్ని పెంచడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు.

2



## వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అంటూ

# రోడ్డెక్కిన రైతన్న

- రోడ్డుపై బైఠాయించి రైతుల ధర్నా
- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
- రైతులను అరెస్టు చేసి శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

వరి ధాన్యం కొనుగోలు చేయాలి అంటూ అన్నదాత రోడ్డు ఎక్కింది. మేడ్చల్ జిల్లా శామీర్ పేట వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఆరు కాలం పాటు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఒకపక్క వర్షాలు కురిసే సమయం దగ్గర పడుతుండడం వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై రైతన్న కన్నీరే చేసింది. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సుర్రు మనే ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు.

2




**ఎస్ఐఆర్ పేరిట అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే**

# ప్రయత్నాలు జరుగుతున్నాయి

: కేటీఆర్

2



## సూడో పోలీస్ గ్యాంగ్

# గుట్టురట్టు

- ఆర్మీ కల్నల్ నుంచి నకిలీ ఐపీఎస్ వరకు
- 12 పేర్లు..12 ఫేక్ ఐడీలు.. నాగరాజు అరెస్ట్
- సూడో పోలీసుల ఆటకట్టించిన కూకట్ పల్లి సిసిఎస్,జగద్గిరిగుట్ట పోలీసులు
- హర్యానా కానిస్టేబుల్ లింక్తో వెలుగులోకి గ్యాంగ్
- నకిలీ అధికారుల ముఠా రిమాండ్కు తరలింపు
- నకిలీ పోలీస్ ముఠాలో నలుగురు అరెస్ట్...
- ఇంకా ఇద్దరు పరారీలో
- అంబీస్ టెక్నాలజీతో సూడో గ్యాంగ్ ట్రేస్

నిజమైన పోలీసుల మాదిరిగా యూనిఫాంలు, గన్స్, అధికారిక స్టార్లు, ఫేక్ ఐడీ కార్డులు, పోలీస్ వాహనాలతో తిరుగుతూ ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న నకిలీ ఐపీఎస్ గ్యాంగ్ను కూకట్ పల్లి సిసిఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు ఛేదించారు. గతంలో ఆర్మీ కల్నల్గా అవతారమెత్తి కేసుల్లో చిక్కుకున్న పాత నేరస్థుడు నాగరాజు రఘువర్మ మరోసారి ఐపీఎస్ అధికారిగా మారి మోసాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.

4

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అంటూ రోడ్డెక్కిన రైతన్న

**రోడ్డుపై బైఠాయించి రైతుల ధర్నా**
**కిలో మీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**
**రైతులను అరెస్టు చేసి**
**శామీర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**






మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు చేయాలి అంటూ అన్నదాత రోడ్డు ఎక్కింది. మేడ్చల్ జిల్లా శామీర్ పేట వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఆరు కాలం పాటు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఒకపక్క వర్షాలు కురిసే సమయం దగ్గర పడుతుండడం వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై రైతన్న కన్నీరే చేసింది. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సుర్రు మనే ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్పేట్ మండల కేంద్రం వద్ద గల వ్యవసాయదారుల సేవా సహకార సంఘం వద్ద స్థానిక రైతులు నిరసన తెలియజేసి, శామీర్పేట్ నల్సార్ యూనివర్సిటీ చౌరస్తా వద్ద ఐదు నిమిషాల పాటు రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోకు రైతులకు సంపూర్ణ మద్దతుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి డి.జి.నరేందర్ ప్రసాద్ పాల్గొన్నారు.

అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపులో భాగంగా ఈ సీజన్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించి దానికి కావలసిన సంపూర్ణ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు మండల రెవెన్యూ అధికారులకు సహకార సంఘాల సీఈఓ లకు మెమోరాండం ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ స్థానికంగా ఉన్నటువంటి అలియాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐదు రోజుల నుంచి రైతులు ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు ఆగిపోయిందని, ట్రాక్టర్లకు వెయిటింగ్ చార్జ్ అదేవిధంగా కిరాయిలు పెరుగుతున్నాయని, రెండు మూడు రోజుల్లో వర్షాలు వచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. షామీర్పేట్, అలియాబాద్ జగన్ గూడ 250 మంది రైతుల నుండి 1392 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని . మేడ్చల్ జిల్లాలోని ఆరు మండలాలలో 50 శాతం వడ్లను మాత్రమే కొనుగోలు చేశారని . ఇంకా 50 శాతం వడ్లు కొనాల్సిన సందర్భంలో, లోడింగ్ చేయాల్సిన ట్రాన్స్పోర్ట్ లారీల కొరత వల్ల, గన్ని బ్యాగుల కొరత వల్ల, వడ్లు నిల్వ కు సరిపడేంత గోడౌన్ల సమీకరణ ఇంకా జరగలేదని, సంబంధిత అధికారుల వద్ద జిల్లాలో ఇంకా కొనవలసిన వడ్ల సమగ్ర గణాంకాలు ఉన్నప్పటికీ, మిల్లర్ల వద్ద నుండి సమన్వయ లోపం వల్ల కొనుగోలు నిలిచిపోయిందని డి.జి.నరేందర్ ప్రసాద్ ఆరోపించారు. ఈ సందర్భంగా శామీర్పేట్ పోలీసులు రైతులను అరెస్టు చేసి శామీర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ సమస్యను షామీర్పేట్ సి.ఐ.శ్రీనాథ్ తో చర్చించిన అనంతరం డిస్టిక్ మేనేజర్ సుగుణ బాయ్ తో, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ ధర్నా లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలన్న గారి రాజిరెడ్డి , నర్ల రమేష్ యాదవ్, ఏం.శ్రీకాంత్ రెడ్డి, సి.హెచ్.నాగిరెడ్డి నీరుడి బాలు, జి పశుపతి, మహేష్ యాదవ్, స్థానిక రైతులు పాల్గొన్నారు .

# నగరంలో పచ్చదనానికి ప్రాధాన్యం

**వర్షాకాలానికి ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలి: మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**
**ఇంటింటి చెత్త సేకరణ బలోపేతంపై అధికారులకు ఆదేశాలు**
**ప్రజా పార్కులు, కుంటల అభివృద్ధితో పచ్చదనం పెంపు..**



సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పచ్చదనాన్ని పెంచడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అల్వాల్, బొల్లారం పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించిన ఆయన వర్షాకాలానికి ముందస్తు ఏర్పాట్లు, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలను సమీక్షించారు. అల్వాల్ లోని ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో రోడ్ల పరిశుభ్రత కోసం వినియోగిస్తున్న యంత్ర పరికరాల పనితీరును పరిశీలించిన కమిషనర్, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించి ప్రజా ప్రదేశాలను మరింత పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఓల్ అల్వాల్ రోడ్, కందాడి ఎన్క్లేవ్, సరస్వతి కాలనీల్లో స్టార్మ్ వాటర్ డ్రైన్లను పరిశీలించి, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా కాలువలను నిరంతరం శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. మచ్చ బొల్లారం హనుమాన్ ఆలయం సమీపంలో పారిశుద్ధ్య కార్మికులు, శాట్ ఆటో డ్రైవర్లతో మాట్లాడిన కమిషనర్, ఇంటింటి చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని చెత్త సేకరణ వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచి రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాల అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు హైడ్రా-డీఆర్ఎఫ్ బృందంతో సమావేశమైన ఆయన, అవసరమైన పరికరాలు, వనరుల లభ్యతపై ఆరా తీశారు. వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉండాలని ఆదేశించారు. బొల్లారంలోని విజయ్ విహార్ ఎన్క్లేవ్ సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించిన కమిషనర్, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్కడ ప్రజా పార్కును అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. సమీపంలోని కుంట చుట్టూ విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని, మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యూ బొల్లారంలోని రైల్వే ఎంప్లాయీస్ కాలనీ ఫేజ్-1 ప్రాంతంలో దోమల లార్వా వ్యాప్తికి అనుకూల ప్రాంతాలను తనిఖీ చేసిన కమిషనర్, యాంటీ లార్వల్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేసి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం పార్కులను సందర్శించి పచ్చదనం, ల్యాండ్స్కేపింగ్ పనులను సమీక్షించిన ఆయన, మరిన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి స్పష్టం చేశారు.



# ఎస్ఐఆర్ పేరిట అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి: కేటీఆర్



సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) ఎస్ఐఆర్ పేరిట అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని కావున బీఆర్ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి తమ ఓట్లను పదిలపరుచుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశాన్ని బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు సమావేశానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడంలో అంబేద్కర్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి ఓటరు తన హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం తెలంగాణ వాదానికి కంచుకోటగా మారిందని ఓటర్లను చైతన్యవంతులను చేశామని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 25 వరకు అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, వివరాల సవరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దొంగ ఓట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు .. రాజకీయ అంశాలపై స్పందించిన కేటీఆర్, ఓటరు జాబితాల్లో పారదర్శకత అవసరమని పేర్కొన్నారు. దొంగ ఓట్లను గుర్తించి తొలగించాల్సిన అవసరం ఉందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మన్నె క్రిశాంక్, యువనేత తీగుళ్ల రామేశ్వర్ గౌడ్, తీగల త్రినేత్ర గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, లింగాన్ని ప్రసన్నలక్ష్మి, కంది శైలజ, సుంకు రామచందర్, సమన్వయకర్త రాజ్సుందర్తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మన్నె క్రిశాంక్, ఈ గుండ్ల కిషోర్ కుమార్ గౌడ్, త్రినేత్ర గౌడ్, తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి, ఎన్నికల ఇంఛార్జి డి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ ముసుగులో వ్యభిచారం

**ఇండ్ల మధ్య సాగుతున్న వ్యభిచారం**
**ఇబ్బందులను ఎదుర్కొంటున్న గృహిణులు**
**వ్యభిచారాన్ని అరికట్టాలని**
**స్థానికుల డిమాండ్**




మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి): అది పేరుకే హాస్టల్ భవనం... అక్కడ జరిగేది మొత్తం వ్యభిచారమే.. అంతేకాకుండా ఈ భవనం చుట్టూ కుటుంబాలు ఉంటున్నాయి. ముఖ్యంగా హాస్టల్ ముందే ఓ కుటుంబం ఉంటుంది. వారికి ఆడపిల్లలు సైతం ఉన్నారు. పిల్లలు బయట ఆడుకుంటుంటే విటుల కోసం యువతులు భేరసారాలు చేస్తుండడం.. ఆ యువతుల వలలో పడ్డ విటులను తీసుకొని అక్కడే ఉన్నా హాస్టల్ లో కి వెళ్లి వ్యభిచారం చేయడం పరిపాటిగా మారింది. చిన్నపిల్లలు ఉన్నారన్న ఇంకిత జ్ఞానం లేకుండా పిల్లల ముందే విటులను ఆకర్షించుకునేందుకు వెకిలి వేషాలు వేస్తూ చిన్నారుల జీవితాలను నాశనం చేస్తున్నారు. అంతేకాకుండా విటుల కోసం యువతులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ ఈ ప్రాంతంలో అలజడి సృష్టిస్తూ ఆ ప్రాంత ప్రజలను చికాకు గురి చేస్తున్నారు.ఇక్కడ వ్యభిచారం అరికట్టాలి అంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసిన ఫలితం ఉండడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ భవనం ముందు రోడ్డుపైన యువతులు బయటయించి విటుల కోసం చూస్తూ వారిని వలలో వేసుకొని అక్కడే ఉన్న హాస్టల్ భవనంలోకి పెళ్లి వ్యభిచారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**వ్యభిచార కూపంగా మారిన ఉమా నగర్**

మేడ్చల్ పట్టణం నడిబొడ్డున ఉన్న ఉమా నగర్ ప్రశాంతతకు మారుపేరుగా నిలిచింది. అలాంటి ఉమా నగర్ లో ఓ మహిళ హాస్టల్ భవనాన్ని అద్దెకు తీసుకొని అందులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భవనం పక్కనే మేడ్చల్ బస్టాండ్ ఉండడం... పక్కనే విద్యాసంస్థలు ఉండడం.. ఇక్కడే ఉన్న హాస్టల్ భవనం ముందు యువతులు ఉంటూ విటులను ఆకర్షిస్తూ జోరుగా హాస్టల్లో వ్యభిచారం చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ హాస్టల్ ముందు నుండి కళాశాలకు వెళ్లే విద్యార్థుల ను, బస్టాండ్ నుంచి వచ్చే ప్రయాణికులను టార్గెట్ చేస్తూ వారిని ఆకర్షిస్తూ హాస్టల్ భవనంలో వ్యభిచారం సాగిస్తున్నట్లు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ హాస్టల్లో ఉన్న విద్యార్థులను సైతం ఈ యువతులు ఆకర్షించి యువకుల జేబులను ఖాళీ చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ తంతు సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పలుసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**సొంత ఇండ్లను ఖాళీ చేసుకునే దుస్థితి**

ఈ హాస్టల్ భవనం చుట్టూరా ఉన్న సొంత ఇండ్లవారు ఖాళీ చేసి వేరే ప్రాంతంలో కిరాయి ఇంట్లోకి కిరాయికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వ్యభిచారం దందా వల్ల ఇండ్ల ముందు చిన్నపిల్లలు ఆడుకునే పరిస్థితి లేకుండా పోతుందని, యువతులు విటులతో ఎప్పుడు ఇక్కడ రద్దీగా ఉంటుందని దీని ప్రభావం పిల్లల మీద పడుతుందేమో నన్ను భయంతో సొంత ఇంటిని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోయే పరిస్థితి నెలకొంది. ఈ హాస్టల్ భవనాన్ని అద్దెకి తీసుకొని వ్యభిచారం దందా నడుపుతున్న ఓ మహిళను పోలీసులు ఏమి చేయలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఆ అవును.. వ్యభిచారం చేయిస్తున్న...అయితే ఏంది**

ఆ అవును... వ్యభిచారం చేయిస్తున్న... అయితే ఏంది అంటూ ఆ హాస్టల్ నిర్వాహకురాలు పార్వతి పేర్కొంటున్నారు. వ్యభిచారం దందా నేనొక్కదానిని చేయడం లేదు... ఇక్కడున్న అన్ని హాస్టల్ లో నడుస్తుంది అంటూ పేర్కొనడం కొసమెరుపు. రూ. 35 లక్షలు చెల్లించి తాను ఈ హాస్టల్ భవనాన్ని నడుపుతున్నానని రూ. 35 లక్షలు నాకు ఇస్తే నేను వెళ్ళిపోతానని మీరే నడుపుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతుంది.

**హాస్టల్ భవనాన్ని సీజ్ చేయండి**

హాస్టల్ భవనాన్ని సీజ్ చేస్తే తప్ప వ్యభిచారం దందా ఆగదని స్థానికులు వాపోతున్నారు. హాస్టల్ భవనం ముందు యువతులు ఉంటూ ఆ రోడ్డుపై నుండి వెళ్లే వారిని ఆకర్షిస్తూ హాస్టల్లో వ్యభిచారం చేస్తూ ఈ ప్రాంతానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉమా నగర్ అంటే వ్యభిచారానికి దందాకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, పోలీసులు వెంటనే ఈ దందా పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## సాయి నగర్, రాఘవేంద్ర నగర్లో మీ సురక్ష - మా భద్రత అవగాహన కార్యక్రమం

నాచారం, జూన్ 3 (మనం న్యూస్) ప్రజల భద్రత, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు నాచారం పోలీసుల ఆధ్వర్యంలో సాయి నగర్, రాఘవేంద్ర నగర్ ప్రాంతాల్లో మీ సురక్ష - మా భద్రత పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటి పనివారు, వాచ్మెన్లు, కేర్టేకర్ల ధృవీకరణ ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళల భద్రత, ఆన్లైన్ మోసాల నివారణ వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమానికి ఉప్పల్ అదనపు డీసీపీ వెంకటరమణ హాజరై భద్రతా చర్యలపై మార్గదర్శకాలు వివరించగా, నాచారం పోలీస్ స్టేషన్ డీఐ, ఎస్ఐలు మైబెల్లీ, ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాయి నగర్, రాఘవేంద్ర నగర్ ప్రాంతాల నివాసితులు, కాలనీ కమిటీ సభ్యులు, ఇంటి యజమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసు అధికారుల సూచనలు, భద్రతా జాగ్రత్తలను తెలుసుకున్నారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు నాచారం పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు.

## రైలు నిలయం సమీపంలో వ్యక్తి హత్య

**తలపై రాళ్లతో దాడి చేసి హత్య చేసిన దుండగులు..**
**మృతుడి గుర్తింపునకు పోలీసుల ప్రయత్నాలు..**

సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) నగరంలోని రైల్వే నిలయం పక్కన ఉన్న మట్టి రోడ్డులో ఓ గుర్తుతెలియని యువకుడు హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. లాలాగుడా పోలీసుల వివరాల ప్రకారం, శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహం పడిఉందని డయల్ - 112కు సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, మృతుడు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకుడిగా గుర్తించారు. ప్రాథమిక విచారణలో గుర్తుతెలియని వ్యక్తులు యువకుడి తలపై రాళ్లతో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి గుర్తింపునకు సంబంధించిన వివరాల్లో, అతని చేతిపై హిందీలో 'రీనా' అనే పచ్చబొట్టు ఉండగా, లవ్ సింబల్లో 'ఒఖి' అనే అక్షరాలతో మరో పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆధారాల ద్వారా మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై గుర్తుతెలియని వ్యక్తులపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై విచారణ కొనసాగుతోంది.

# పెన్షన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగుల అవస్థలు

**కొత్త దరఖాస్తుదారుల్లో అయోమయం..**
**స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని విజ్ఞప్తి**



కీసర, జూన్ 3 (మనం న్యూస్): వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక భద్రతా పెన్షన్లు అందకపోవడంతో వారు మీ సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పలువురికి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో పాటు, కొత్తగా దరఖాస్తు చేయాలనుకునే వారికి ఎవరిని సంప్రదించాలి, ఏ పత్రాలు సమర్పించాలి, ప్రక్రియ ఎలా ఉంటుందనే విషయాలపై స్పష్టత లేక అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పెన్షన్లకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని వారు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక హెల్ప్డెస్కులు ఏర్పాటు చేసి ప్రజలకు సరైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టి సారించి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సూడో పోలీస్ గ్యాంగ్ గుట్టురట్టు

**ఆర్మీ కల్నల్ నుంచి నకిలీ ఐపీఎస్ వరకు**

**12 పేర్లు..12 ఫేక్ ఐడీలు..నాగరాజు అరెస్ట్**

**సూడో పోలీసుల ఆటకట్టించిన కూకట్ పల్లి సిసిఎస్,జగద్గిరిగుట్ట పోలీసులు**

**హర్యానా కానిస్టేబుల్ లింక్తో వెలుగులోకి గ్యాంగ్**

**నకిలీ అధికారుల ముఠా రిమాండ్కు తరలింపు**

**నకిలీ పోలీస్ ముఠాలో నలుగురు అరెస్ట్... ఇంకా ఇద్దరు పరారీలో**

**అంబీస్ టెక్నాలజీతో సూడో గ్యాంగ్ ట్రేస్**

మేడ్చల్ జూన్ 3: ( మనం జిల్లా ప్రతినిధి): నిజమైన పోలీసుల మాదిరిగా యూనిఫాంలు, గన్స్, అధికారిక స్టార్లు, ఫేక్ ఐడీ కార్డులు, పోలీస్ వాహనాలతో తిరుగుతూ ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్న నకిలీ ఐపీఎస్ గ్యాంగ్ను కూకట్ పల్లి సిసిఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు ఛేదించారు. గతంలో ఆర్మీ కల్నల్గా అవతారమెత్తి కేసుల్లో చిక్కుకున్న పాత నేరస్తుడు నాగరాజు రఘువర్మ మరోసారి ఐపీఎస్ అధికారిగా మారి మోసాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.

కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం కూకట్పల్లికి చెందిన పూర్ణచందర్ రావు (42)ను హర్యానాలో నమోదైన కేసు పేరుతో బెదిరించి మే 18న నాగరాజు తన అనుచరులతో కలిసి కిడ్నాప్ చేశాడు. తాను ఐపీఎస్ అధికారినని నమ్మించి నకిలీ పోలీస్ కారులో సూర్యాపేటకు తీసుకెళ్లి రూ.1 లక్ష వసూలు చేశారు. అనంతరం హైదరాబాద్కు తీసుకొచ్చి మరోసారి రూ.5.26 లక్షలు తీసుకుని పరారయ్యారు.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసుల సంయుక్త బృందం దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసింది. అంబీస్ టెక్నాలజీ సహాయంతో పాత నేరస్థుల లోకేషన్ను ట్రేస్ చేసి ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**పోలీస్ వ్యవస్థనే కాపీ చేసిన నాగరాజు**

నిందితుడు నాగరాజు సాధారణ మోసగాడిలా కాకుండా పూర్తిస్థాయి సూడో పోలీస్ వ్యవస్థనే ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతి ఆపరేషన్కు వేర్వేరు పేర్లు ఉపయోగిస్తూ మొత్తం 12 పేర్లతో ఫేక్ ఐడీ కార్డులు తయారు చేసుకున్నాడు. ఐపీఎస్, ఇంటెలిజెన్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పేర్లతో ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసినట్లు తేలింది.

ఇంకా అతడికి సహకరించేలా ప్రత్యేకంగా ఆరుగురు సభ్యులతో ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. పోలీస్ స్టైల్లో రైడ్లు, విచారణలు, అరెస్ట్ డ్రామాలు నిర్వహిస్తూ అమాయకులను టార్గెట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



**హర్యానా కానిస్టేబుల్ లింక్**

ఈ కేసులో పరారీలో ఉన్న ముఠా సభ్యుడు సునీల్ కుమార్ హర్యానాకు చెందిన కానిస్టేబుల్గా గుర్తించారు. ఇప్పటికే అతడిని సస్పెండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అతడి ద్వారానే నాగరాజు పోలీస్ శాఖకు సంబంధించిన వివరాలు, వ్యవహార శైలిని తెలుసుకుని నకిలీ సెటప్ నడిపినట్లు అనుమానిస్తున్నారు.

**భారీగా స్వాధీనం**

నిందితుల వద్ద నుంచి రెండు గన్స్ (ఎయిర్ పిస్టల్, కంట్రీ మేడ్ పిస్టల్), ల్యాప్టాప్, పోలీస్ డ్రెస్సులు, కార్, బైక్, లెటర్ ప్యాడ్లు, బేడీలు, రబ్బర్ స్టాంపులు, 10 మొబైల్ ఫోన్లు, పలు రకాల స్టార్ సింబల్స్ స్వాధీనం చేసుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పోలీస్ పేరుతో వస్తున్న ప్రతి వ్యక్తిని గుడ్డిగా నమ్మొద్దని ఎలాంటి అనుమానం వచ్చినా సమీప పోలీస్ స్టేషన్లో లేదా అధికారిక హెల్ప్లైన్లో ధృవీకరించుకోవాలని పోలీసులు సూచించారు. నకిలీ అధికారుల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి ముత్యం రెడ్డి, కుత్బుల్లాపూర్ అడిషనల్ డీజీపీ పురుషోత్తం, కుత్బుల్లాపూర్ ఏసిపి బాల గంగిరెడ్డి, ఏసీపీ క్రైమ్స్ నాగేశ్వరరావు, డీఐ జగద్గిరిగుట్ట నరేందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవికుమార్,జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం, జగదిరిగుట్ట క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చన్వెల్లి, ఇక్కరెడ్డి గూడలో 8 ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం**



చేవెళ్ల, జూన్ 03(మనం న్యూస్) : 'సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక' అని చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం చన్వెల్లి, ఇక్కరెడ్డి గూడ గ్రామాలలో నూతనంగా నిర్మించిన 8 ఇందిరమ్మ ఇళ్లను చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ సమతా వెంకట్ రెడ్డితో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చన్వెల్లి ప్రభాకర్ రెడ్డి , మాజీ సర్పంచులు భీమయ్య, లావణ్య శంకర్ , ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్‌కు సహకరించాలి

**గౌడవల్లి మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్**

మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి): గ్రామాలలోని , గేటెడ్ కమ్యూనిటీ కాలనీలలోని కొన్ని ఇళ్ల చిరునామాలపై సంబంధిత కుటుంబాలకు తెలియకుండా తప్పుగా ఓటర్లు నమోదై ఉండవచ్చనే అంశంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గౌడవల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ కోరారు. మీ ఇంటి చిరునామాపై నమోదైన ఓటర్ల వివరాలను పరిశీలించి, అక్కడ నివసించని వారి పేర్లు ఉన్నట్లయితే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నెలలో ప్రభుత్వం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమాన్ని నిర్వహించనుందని ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటరు వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు ఆ సమయంలో మీ ఇంటి వివరాలను సక్రమంగా తెలియజేసి, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దేందుకు పూర్తి



సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన పారదర్శకమైన ఓటరు జాబితాలు అత్యంత అవసరమని అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి అధికారులకు సహకరించి, ఓటరు జాబితాల్లోని పొరపాట్లను సరిదిద్దే ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. కాలనీ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం అందరి సహకారం ఎంతో అవసరం అని. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని గరిసెల సురేంద్ర ముదిరాజ్ కోరారు.

# సికింద్రాబాద్ డివిజన్ విస్తరణ ఏర్పాట్లపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సమీక్ష

### కొత్తగా చేర్చిన రైల్వే సెక్షన్ల నిర్వహణకు ప్రత్యేక చర్యలు..






సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ బుధవారం సికింద్రాబాద్ డివిజనల్ ప్రధాన కార్యాలయం (సంచాలన్ భవన్)ను తనిఖీ చేసి, డివిజన్ విస్తరణ నేపథ్యంలో చేపట్టిన పరిపాలనా, సాంకేతిక ఏర్పాట్లను సమీక్షించారు. ఈ తనిఖీలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డా. ఆర్. గోపాలకృష్ణన్తో పాటు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన విభాగాధిపతులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటుతో డివిజన్ పరిధి మార్పులు

దక్షిణ తీర రైల్వే (సౌత్ కోస్ట్ రైల్వే) కొత్త జోన్ ఏర్పాటు నేపథ్యంలో జూన్ 1 నుంచి గుంతకల్లు, గుంటూరు డివిజన్లలోని వాడి-రాయచూర్, పగిడిపల్లి-విష్ణుపురం-జనపహాడ్ సెక్షన్లు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వచ్చాయి. అదే సమయంలో మోటమర్రి-కొండపల్లి సెక్షన్ విజయవాడ డివిజన్లో విలీనం చేయబడింది. ఈ మార్పుల నేపథ్యంలో రైళ్ల కదలికలను సమర్థంగా పర్యవేక్షించేందుకు సికింద్రాబాద్ డివిజనల్ కంట్రోల్ ఆఫీస్లో రెండు అదనపు సెక్షన్ కంట్రోల్ బోర్డులను ఏర్పాటు చేశారు. ప్యాసింజర్, ఎక్స్ప్రెస్, గూడ్స్ రైళ్ల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు వీటిని వినియోగించనున్నారు.

### కంట్రోల్ రూమ్, ట్రాక్షన్ పవర్ వ్యవస్థల తనిఖీ

జనరల్ మేనేజర్ కంట్రోల్ రూమ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ బోర్డులను పరిశీలించి, కొత్త సెక్షన్లలో రైలు కార్యకలాపాల పర్యవేక్షణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. విస్తరించిన అధికార పరిధిలో సురక్షిత, సమయపాలనతో కూడిన రైలు సేవల నిర్వహణకు నిరంతర పర్యవేక్షణ, సమన్వయం అత్యంత కీలకమని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ట్రాక్షన్ పవర్ కంట్రోల్ రూమ్ను సందర్శించిన ఆయన, లోకోమోటివ్లకు విద్యుత్ సరఫరా, ఓవర్హెడ్ పరికరాల పర్యవేక్షణ వ్యవస్థలను పరిశీలించారు. అలాగే టెలికాం టెస్ట్ రూమ్ను తనిఖీ చేసి, అంతరాయం లేని కమ్యూనికేషన్ సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

### సిబ్బందితో ముఖాముఖి

సంచాలన్ భవన్లో నిర్వహించిన 'సోనార్' (స్టాఫ్ ఓరియంటేషన్ అండ్ న్యూ అడ్మినిస్ట్రేటివ్ రియలైన్మెంట్) కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఆపరేటింగ్, కమర్షియల్, ఇంజనీరింగ్, సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, వైద్య విభాగాలకు చెందిన 30 మందికి పైగా అధికారులు, సిబ్బందితో ఆయన ప్రత్యక్షంగా సంభాషించారు. ఈ సందర్భంగా డివిజన్ పునర్వ్యవస్థీకరణ వల్ల ఏర్పడిన కొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించిన ఆయన, ఏవైనా సమస్యలు లేదా సందేహాలు తలెత్తితే వాటిని వేగంగా పరిష్కరించేందుకు యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. కొత్త వ్యవస్థలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైల్వే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఆయన పిలుపునిచ్చారు.



# పేదల ఆకలి తీర్చడంలో ఆత్మసంతృప్తి దాగి ఉంది

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) మన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు, పేదల ఆకలి తీర్చేందుకు వినియోగించినప్పుడు కలిగే ఆత్మసంతృప్తికి మించిన ఆనందం మరొకటి ఉండదని మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్లోని బీకే గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 20న ప్రారంభమైన మధ్యాహ్న ఉచిత అన్నదాన కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, మనిషి జననం, మరణం సహజమైనవేనని, అయితే సమాజంలోని పేదలకు చేసే సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు పార్థసారధి నాయకత్వంలోని శ్రీనివాస సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి వేసవిలో సుమారు రెండున్నర నెలల పాటు వేలాది మంది పేదల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. వయసును సైతం లెక్కచేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ లక్షలాది మంది ఆకలితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, పేదల ఆకలి నివారణకు ప్రభుత్వాలు మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పంపిణీ చేయడానికి 160 నోట్బుక్స్ను ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రామమూర్తి, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, సభ్యులు సహదేవ్ గౌడ్, శంకర్, ప్రసాద్, విజయలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాల కోసం వాహనాల చోరీలు.. నిందితుడు అరెస్ట్..

### ఐదు ఆటోమొబైల్ చోరీ కేసుల ఛేదన.. నాలుగు బైకులు, ఒక ఆటో రిక్షా స్వాధీనం..




సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు ఆటోమొబైల్ చోరీ కేసులను పోలీసులు ఛేదించి ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షాను స్వాధీనం చేసుకున్నారు. చిలకలగూడ ఇన్స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, పార్సిగుట్ట న్యూ అశోక్నగర్కు చెందిన మైకాల నవీన్ (26) కేటరింగ్ వర్కర్గా పనిచేస్తున్నాడు. చెడు స్నేహాలు, మద్యం, ధూమపాన వ్యసనాలకు బానిసైన అతడు డబ్బు అవసరాల కోసం వాహనాల చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇళ్ల ముందు పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. చిలకలగూడకు చెందిన ఆటో డ్రైవర్ బిజోరియే కమల్ ప్రకాశ్ తన ఇంటి ముందు నిలిపి ఉంచిన ఆటో రిక్షా (టీఎస్10 యూఏ 8087) కనిపించకపోవడంతో జూన్ 2న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు చిలకలగూడ, వారాసిగూడ ప్రాంతాల్లో మొత్తం ఐదు వాహనాల చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అతడి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో రిక్షాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కె. మూర్తి ఐపీఎస్, అదనపు డీసీపీ జె. నర్సయ్య, చిలకలగూడ డివిజన్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో ఛేదించారు. చిలకలగూడ ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎల్. మధుబాబు, ఎస్సై జె. రాకేష్తో పాటు క్రైమ్ టీమ్ సభ్యులు నిందితుడిని పట్టుకుని కేసును విజయవంతంగా ఛేదించారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించగా, వారికి తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# ఓయూలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

### మొక్కలు నాటి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన బీఆర్ఎస్వీ నాయకులు..




సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు జన్మదిన వేడుకలను ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కాటం శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓయూ ఆరట్స్ కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటిన నాయకులు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాటం శివ మాట్లాడుతూ, హరీష్ రావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఇరిగేషన్ మంత్రిగా దేశానికి ఆదర్శంగా నిలిచిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని, బంగారు తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. అలాగే ఆరోగ్యశాఖ మంత్రిగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన గళం వినిపిస్తున్న నాయకుడిగా హరీష్ రావు గుర్తింపు పొందారని కాటం శివ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జంగయ్య, ప్రశాంత్, మిథున్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్, అవినాష్, రాకేష్, గోపాల్ నాయక్, సాయి గౌడ్, శరత్, ప్రసాద్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జూనియర్ ఆర్టిస్ట్ మృతి

మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి మునీరాబాద్లోని ఓనవా కన్వెన్షన్' వద్ద జరుగుతున్న ఒక సినిమా షూటింగ్ సందర్భంగా, భాస్కర్ (52) (కార్డు నం. 2212) అనే జూనియర్ ఆర్టిస్ట్ మృతి చెందారు. కృష్ణానగర్, కు చెందిన భాస్కర్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారని పోలీసులు తెలిపారు. ఆయనను వెంటనే ఆసుపత్రికి



తరలించగా వైద్యులు ఆయన మరణించినట్లు నిర్ధారించారు. మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డుల ప్రకారం, కోల్కతాకు సంబంధించిన ఒక చిరునామా అందులో పేర్కొనబడి ఉంది. అయితే, ఆయన మొబైల్ ఫోన్లో కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎటువంటి సంప్రదింపు వివరాలు లభించలేదని . కేవలం తోటి జూనియర్ ఆర్టిస్టుల ఆయన ఏజెంట్ ఫోన్ నంబర్లు మాత్రమే అందులో కనిపించాయని పోలీసు తెలిపారు.ఆర్ ఎం బి భాస్కర్ (కార్డు నం. 2212) యొక్క కుటుంబ సభ్యులు, బంధువులు లేదా స్వస్థలం గురించి ఎవరికైనా తెలిసినట్లయితే,వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సంబంధిత అధికారులకు ఆ సమాచారాన్ని తెలుపాలని. మేడ్చల్ పోలీసులు కోరారు.

# అంగన్వాడిల సమస్యపై డిడబ్ల్యుఓకు వినతి



మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి): అంగన్వాడీల సమస్యపై డి డబ్ల్యూ ఓ శారద కు నూతనకల్ కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్ వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనకల్ గ్రామంలో రెండు అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని, రెండు అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడి టీచర్లు లేక ఒక సెంటర్ పూర్తిగా మూసివేశారని తెలిపారు.2 అంగన్వాడి సెంటర్ లో వేరే గ్రామం ఇన్చార్జి తో తాత్కాలికంగా అంగన్వాడిని నడుపుతున్నారని,ఆ అంగన్వాడికి ఆయమ్మ లేక పిల్లలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున నూతనకల్ గ్రామ ప్రజల కోరిక మేరకు రెండు అంగన్వాడీ కేంద్రాలకు ఇద్దరు అంగన్వాడి టీచర్లకు ఇద్దరు హెల్పర్స్ ని ఏర్పాటు చేసి మా గ్రామంలో సమస్యను తీర్చాలని కోరారు. 4 వేల పైచిలుకు జనాభా గల గ్రామం గర్భిణీ స్త్రీలకు పోషిక ఆహార విషయంలో, అంగన్వాడి పిల్లలను పంపే విషయంలో గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని, నూతనకల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఒక ఆశా వర్కర్ పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయి కావున నూతనకల్ గ్రామానికి ఐదు పోస్టులు భర్తీ చేసి గ్రామ సమస్యను తీర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించి రెండు నెలల్లో అంగన్వాడీ సమస్యను పూర్తిగా తీరుస్తామని జిల్లా డబ్ల్యు ఓ అధికారిని శారద హామీ ఇచ్చారని తెలిపారు.

# హరీష్ రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**9 సేవా కార్యక్రమాలే నాయకులకు నిజమైన నివాళి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా, జూన్ 3 (మనం న్యూస్): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు లావంగు నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, హరీష్ రావు జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని భవిష్యత్తులో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

లావంగు నవీన్ మాట్లాడుతూ, హరీష్ రావు జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

హరీష్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడంపై తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవ కంటోన్మెంట్ నిర్మాణానికి శ్రీకారం

**బొల్లారంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ క్షేత్రస్థాయి పర్యటన..**
**జనప్రియ బంగ్లా, శాంతినగర్, గడ్డి బస్తీల్లో సమస్యల పరిశీలన..**

సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నవ కంటోన్మెంట్గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం బొల్లారం ప్రాంతంలో విస్తృత క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా జనప్రియ బంగ్లా, శాంతినగర్ కాలనీ, గడ్డి బస్తీల్లో పర్యటించి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ సరఫరా, కమ్యూనిటీ హాళ్లు తదితర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, నవ కంటోన్మెంట్ లక్ష్య సాధనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, నాని, రామచంద్రారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బస్తీవాసులు పాల్గొన్నారు.





# ఎల్ఎన్ నగర్లో భారీ షార్ట్ సర్క్యూట్

**కేబుల్ వైర్లు కాలిపోవడంతో ఆటో దగ్ధం**

సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఎన్ నగర్లో మంగళవారం అర్ధరాత్రి అనంతరం భారీ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. స్థానికుల వివరాల ప్రకారం... విద్యుత్ స్తంభానికి వందలాది ఇంటర్నెట్, టీవీ కేబుల్ వైర్లు చుట్టుకొని ఉండడంతో మంగళవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కేబుల్ వైర్లు పూర్తిగా కాలిపోగా, సమీపంలో పార్క్ చేసి ఉంచిన ఓ ఆటోరిక్షా కూడా అగ్నికి ఆహుతైంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో మరింత పెద్ద ప్రమాదం తప్పింది. అయితే అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. డివిజన్లోని అనేక వీధుల్లో కేబుల్ వైర్లు నియంత్రణ లేకుండా వేలాడుతుండటంతో ప్రమాదం జరిగిన సమయంలో అంబులెన్స్ లేదా అగ్నిమాపక వాహనాలు లోపలికి చేరుకోవడం కూడా కష్టతరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులపై వైర్ల అస్తవ్యస్త పరిస్థితి ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా డివిజన్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలపై వేలాది కేబుల్ వైర్లు గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయని, అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో మరిన్ని షార్ట్ సర్క్యూట్లు, అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్లతో క్రీడా ప్రతిభ వికాసం






**మల్కాజ్గిరి జోన్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు ఉత్సవాలకు ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరు..**

సికింద్రాబాద్, జూన్ 3 (మనం న్యూస్) మల్కాజిగిరి జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు 2026 ముగింపు ఉత్సవాలు బుధవారం వెస్ట్ మారేడ్పల్లి క్రికెట్ గ్రౌండ్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, మెడల్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలంటే చిన్న వయసులోనే క్రమశిక్షణతో సాధన చేయాలని అన్నారు. స్థానిక యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయి ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో మల్కాజ్గిరి జోన్ అధికారులు, కోచ్లు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాల విద్యతో పాటు విద్యార్థులకు ఆత్మరక్షణ విద్య కూడా అవసరమని పేర్కొన్న ఆయన, అన్ని పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్, కరాటే, కుంగ్ ఫూ శిక్షణను తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ గాయత్రి, క్రీడా అధికారులు, కోచ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ తిరుగుబాటు నేతల కథ సుఖాంతం

**తిరుగుబాటు నేతలను అక్కున చేర్చుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**



మేడ్చల్, జూన్ 3 ( మనం జిల్లా ప్రతినిధి ) : మేడ్చల్ బిఆర్ఎస్ లో తిరుగుబాటు నేతల కథ సుఖాంతమైంది. మేడ్చల్ బిఆర్ఎస్ లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఉండడం లేదు అంటూ పలువురు తిరుగుబాటు నేతలు ఇటీవల పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇటీవల మేడ్చల్ లోని కేఎల్ఆర్ వెంచర్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి మేడ్చల్ మండల కార్యకర్తల సమావేశంలో ఈ నేతలు తిరుగుబాటు చేశారు. పార్టీలో ఉద్యమకారులకు ప్రాధాన్యత లేకుండా పోతుంది అంటూ ఆరోపణలు చేస్తూ స్థానిక నేతలపై విమర్శల జల్లులు కురిపించారు. ఈ సంఘటన మరువక ముందే నిన్న జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవం లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించి మళ్లీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఈసారి ఓ అడుగు ముందుకేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి ని టార్గెట్ చేస్తూ ఆయనపై విమర్శలు గుప్పించారు. అయితే పరిస్థితి చేయి జారిపోతుందన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి తిరుగుబాటుదారులను తన ఇంటికి పిలిపించుకొని అక్కున చేర్చుకున్నారు. దీంతో తిరుగుబాటు దారులు చల్లబడి జై తెలంగాణ అంటూ పార్టీలో విలీనం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని చిన్నచిన్న విభేదాలు వస్తుంటాయి.. పోతుంటాయని అందరం కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకోసం అందరం కలిసికట్టుగా కష్టపడాలని సూచించారు.





# పద్మశాలి టౌన్షిప్కుకు తాగునీటి కష్టాలు తీరనున్నాయి

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో కొత్త పైప్లైన్, రిజర్వాయర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..**

**- పద్మశాలి టౌన్షిప్ మంచినీటి సమస్యపై జలమండలి ఎండీతో ఎమ్మెల్యే భేటీ**

**- కొత్త మంచినీటి పైప్లైన్ ఏర్పాటుకు జలమండలి హామీ.**

**- రిజర్వాయర్ నిర్మాణానికి స్థల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియ ప్రారంభం**

**- ప్రజలకు నిరంతరాయ తాగునీటి సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు**

కాప్రా సర్కిల్, జూన్ 3 (మనంన్యూస్): డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టౌన్షిప్ ప్రతినిధులతో కలిసి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ను కలిసి సమస్య తీవ్రతను వివరించి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా టౌన్షిప్లో నెలకొన్న తాగునీటి సమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త మంచినీటి పైప్లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, పద్మశాలి టౌన్షిప్కు తప్పకుండా కొత్త మంచినీటి పైప్లైన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి కేటాయించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. స్థలం కేటాయింపు పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి, టౌన్షిప్ ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.